GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

T MEDIA

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 353 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 02.07.2025 | పేజీలు :3

## కొత్త స్పోర్ట్స్ పాలసీకి ఆమోదం

### కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

**టీ మీడియా, జూలై 1 ,ఢిల్లీ బ్యూరో :** దేశంలోని క్రీడాకారులను వెలుగులోకి తెచ్చేందుకు కేంద్ర క్యాబినెట్ కొత్త నేషనల్ స్పోర్ట్స్ పాలసీకి ఆమోదం తెలిపింది. మౌలిక సదుపాయాలతో పాటు క్రీడాకారుల సమగ్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేయనుంది. అటు రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఇన్నోవేషన్ స్కీమ్‌కు కూడా క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. రూ. 1 లక్ష కోట్లతో కార్పస్ ఫండ్‌తో దీన్ని ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా రీసెర్చ్ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులకు ప్రోత్సాహం కల్పించడమే ప్రధాన ఉద్దేశం. అలాగే దీర్ఘకాలిక తక్కువ వడ్డీ లేదా వడ్డీ లేని రుణాలు అందించనుంది కేంద్రం. అలాగే తమిళనాడులో పరమాకుడి-రామనాథపురం మధ్య 4 వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి కేబినేట్ ఆమోదం తెలిపింది. రూ. 1,853 కోట్లతో 46.7 కిమీ మేర 4 వరుసలుగా రహదారి నిర్మించనుంది. అటు రామేశ్వరం కనెక్టివిటీని కూడా ఈ రహదారి మరింత పెంచనుంది.



## కేసీఆర్, హరీశ్‌రావు సంతకాలే...

# మరణశాసనం

### బనకచర్ల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్

### తెలంగాణ జలాలపై మాట్లాడిన సీఎం రేవంత్



**టీ మీడియా, జూలై 1 ,హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ జలాల విషయంలో రాజీపడేది లేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ నీటి హక్కులు కాపాడటంలో పోరాడుతూనే ఉంటామని పేర్కొన్నారు. నీటిపారుదల శాఖను పదేళ్లపాటు కేసీఆర్, హరీశ్‌రావు చూశారని గుర్తు చేశారు. రాష్ట్ర నీటిహక్కులను వాళ్లు కాపాడతారని అందరూ భావించారని, ఇలా కాపాడతారని భావించినవాళ్లేరాష్ట్రానికి నష్టం చేశారని విమర్శించారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో గోదావరి- బనకచర్లపై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు.కృష్ణా జలాల్లో ఉమ్మడి ఏపీకి 811 టీఎంసీలు కేటాయించారని అందులో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని 2015లో సంతకం చేశారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. 68 శాతం జలాలు ఏపీకి కేటాయిస్తే అభ్యంతరం లేదని సంతకం చేశారని ధ్వజమెత్తారు. ఇలా సంతకాలు చేసి మన హక్కులను ఏపీకి ధారాదత్తం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2015లో కేసీఆర్, హరీశ్‌రావు చేసిన సంతకాలే తెలంగాణకు మారణశాసనంగా మారిందన్నారు.కృష్ణా పరివాహకం ప్రాంతం పరంగా చూస్తే తెలంగాణకే ఎక్కువ నీటి వాటా దక్కాలని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కేటాయించిన 299 టీఎంసీలు కూడా వాడుకోలేని పరిస్థితి తెచ్చారని చింతించారు. ప్రాజెక్టులు పూర్తి కాకపోవడంతో 299 టీఎంసీలు వాడుకోలేని పరిస్థితి ఉందన్నారు. ఉమ్మడి ఏపీలో ప్రారంభించిన ప్రాజెక్టులను పదేళ్లపాటు పట్టించుకోలేదని ఆగ్రహించారు. ఏపీ మాత్రం పూర్తి చేసుకున్న ప్రాజెక్టులకు నీటిని తరలించుకుపోతోందని ఆందోళన చెందారు.ఉమ్మడి ఏపీలో రూ.38 వేల కోట్లతో ప్రాణహిత-చేవెళ్లను చేపట్టారు. ప్రాణహిత-చేవెళ్లను పక్కన పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ఎత్తిపోతల చేపట్టారు. కమీషన్లకు కక్కుర్తి పడి రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. రూ.లక్ష కోట్లు ఖర్చు చేసి కట్టిన ప్రాజెక్టుతో 168 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోశారు. ఇలా ఇన్ని టీఎంసీలు ఎత్తిపోసేందుకు రూ.7 వేల కోట్ల కరెంటు బిల్లు ఖర్చు అవుతోంది. ఎత్తిపోసిన 168 టీఎంసీలలో మళ్లీ 112 టీఎంసీలు వృథాగా కిందకు వదిలారు. చచ్చిన పార్టీని బతికించుకునేందుకు మళ్లీ జలాల సెంటిమెంట్‌ను ఎత్తుకున్నారు. ఏపీని బూచీగా చూపి పార్టీని పునరుజ్జీవం చేసుకునేందుకు ఫామ్‌హౌస్‌లో క్షుద్రపూజలు చేశారు.'అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. మిగులు జలాలతోనే బనకచర్ల కట్టుకుంటున్నామన్న ఏపీ : గోదావరిలో వేల టీఎంసీలు వృథాగా పోతున్నాయని కేసీఆర్? మాట్లాడారని సీఎం రేవంత్ గుర్తు చేశారు. కేటాయింపులు ఉన్న 968 టీఎంసీలు వాడుకోకుండా వృథాగా పోతున్నాయని ఎలా అంటారని ప్రశ్నించారు. ప్రాజెక్టులు పూర్తి చేసి వాడుకుంటే ఇంకా మిగులు జలాలు ఎక్కడ ఉంటాయని ప్రశ్నల వర్షం కురిపించారు. మిగులు జలాలతోనే బనకచర్ల కట్టుకుంటున్నామని ఏపీ చెప్తోందని, కేసీఆర్ మాటలతోనే గోదావరి జలాలను కృష్ణాకు తరలించే ప్రయత్నాలను జగన్ చేపట్టారని ఆనాటి విషయాలు గుర్తు చేశారు.జగన్ సీఎంగా ఉన్నన్ని రోజులు ఏపీ ప్రాజెక్టుల గురించి కేసీఆర్, హరీశ్‌రావు మాట్లాడలేదన్నారు. జగన్ దిగిపోయి, చంద్రబాబు రాగానే జలాల సెంటిమెంట్?ను కేసీఆర్ రెచ్చగొడుతున్నారని ధ్వజమెత్తారు. చేపల పులుసుకు ఆశపడి రైతుల ప్రయోజనాలను మేము ఫణంగా పెట్టేవాళ్లం కాదని ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పారు.

## మృతుల కుటుంబాలకు

# రూ.కోటి పరిహారం

### ప్రమాదంపై విచారణకు అధికారులతో కమిటీ
### కుటుంబాలకు, క్షతగాత్రులకు తక్షణ సాయం







### సీఎం రేవంత్ రెడ్డి హామీ

**టి మీడియా, జులై1, హైదరాబాద్ బ్యూరో::** పాశమైలారం ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇప్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి పరిహారం ఇప్పించాలని ఆదేశించారు. క్షతగాత్రులకు ఉచితంగా వైద్య చికిత్స అందిస్తామని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మృతులు, క్షతగాత్రుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. బాధితుల పిల్లలను చదివించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టంగా చెప్పారు. సంగారెడ్డి జిల్లాలోని సిగాచీ పరిశ్రమ ప్రమాద స్థలాన్ని సీఎం రేవంత్? రెడ్డి పరిశీలించారు. ఈ ప్రమాదంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ ఘటనపై విచారణకు అధికారులతో కమిటీ వేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. కమిటీ నివేదిక మేరకు బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణకు స్పష్టమైన వ్యవస్థ తీసుకొస్తామని వెల్లడించారు. ఇలాంటివి జరగకుండా పరిశ్రమలు కూడా



జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిశ్రమల్లో తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఖర్చుతో మృతదేహాలను స్వస్థలాలకు తరలిస్తామని చెప్పారు.ఈ ప్రమాదంపై కారణాలు ఇప్పుడే చెప్పలేమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రమాద ఘటనపై నిపుణుల కమిటీతో దర్యాప్తు చేయిస్తున్నామని వివరించారు. మృతుల కుటుంబాలకు రూ.లక్ష, క్షతగాత్రులకు రూ.50 వేల తక్షణ సాయం ప్రకటించామన్నారు. ప్రమాదం జరిగినప్పుడు పరిశ్రమలో 143 మంది ఉన్నారని చెప్పారు. ఇప్పటివరకు 36 మంది కార్మికులు చనిపోయారని, 58 మంది కార్మికులు అధికారులతో టచ్?లోకి వచ్చారని తెలిపారు.

ఏది ఏమైనా ఈ ఘటనను ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తోంది. దీనికి సంబంధించి చనిపోయిన కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇప్పించాలి కంపెనీ వాళ్లతో మాట్లాడి, అలాగే ప్రభుత్వం, కంపెనీ నుంచి రూ.కోటి పరిహారం ఇవ్వాలని ఆదేశించాను. ఆదేశాల ప్రకారం మంత్రులు కంపెనీ అధికారులతో మాట్లాడి ప్రభుత్వం వైపు నుంచి సహకారం తీసుకొని పరిహారం అందించడం జరుగుతోంది. అదే విధంగా తీవ్రంగా గాయాలైన వారికి పని చేయలేని పరిస్థితి ఉన్న వారికి రూ.10 లక్షలు పరిహారం ఇవ్వాలని, అదేవిధంగా కొంతమొత్తంలో దెబ్బలు తగిలి పని చేయలేని పరిస్థితిలో ఉన్న వారికి రూ.5 లక్షలు ఇవ్వాలి. క్షతగాత్రులకు పరిశ్రమ యజమానులు, ప్రభుత్వం కలిసి చర్యలు తీసుకుంటాయి." - రేవంత్? రెడ్డి, ముఖ్యమంత్రికొందరు కార్మికులు శిథిలాల కింద చిక్కుకున్నారని భావిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రమాదం జరిగిన తర్వాత కొందరు వెళ్లిపోయారని భావిస్తున్నామని వెల్లడించారు. తీవ్రంగా గాయపడి పని చేసుకోలేని వారికి రూ.10 లక్షల పరిహారం, గాయపడి చికిత్స తర్వాత పని చేసుకోగలిగిన వారికి రూ.5 లక్షల పరిహారం చెల్లించనున్నామన్నారు. క్షతగాత్రులకు చికిత్స ఖర్చును కంపెనీ, ప్రభుత్వం భరిస్తామని స్పష్టం చేశారు. బాధితుల పిల్లల చదువు బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. బాధితుల పిల్లలను గురుకుల పాఠశాలల్లో చేర్పిస్తామని మాటిచ్చారు.

#### అత్యంత విషాదకరమైన ఘటన

సోమవారం ఉదయం నుంచి మంత్రులు రాజనర్సింహ, వివేక్ ఘటనా స్థలాన్ని పర్యవేక్షిస్తున్నారని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. అత్యంత విషాదకరమైన ఘటన సోమవారం జరిగిందన్నారు. ఉమ్మడి ఏపీ, రాష్ట్ర చరిత్రలో ఇంతటి ప్రమాదం ఎప్పుడూ జరగలేదని పేర్కొన్నారు. బిహార్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఏపీ కార్మికులు ఉన్నారని, ఇప్పటి వరకు 36 మంది మరణించారని వివరించారు. ఇంకా కొందరు కార్మికుల ఆచూకీ తెలియడం లేదన్నారు. శిథిలాల కింద ఎవరైనా ఉన్నారా అనేది తెలుసుకుంటున్నామని చెప్పారు.

# యువతకు నిరుద్యోగ భృతి

- కుటుంబ పెద్దగా ఉంటా
- పింఛన్లు పంపిణీలో

సీఎం చంద్రబాబు




**టీ మీడియా, జూలై 1 ,తూర్పుగోదావరి :** రాష్ట్రంలో సమర్థ నాయకత్వం అందించేవాళ్లెవరో ఆలోచిం చాలే గానీ, కులం మతం చూసి ఓట్లేస్తారా అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా మలకపల్లిలో పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. అనంతరం పీ4 సభలో పాల్గొన్నారు. మార్గదర్శి-బంగారు కుటుంబాలతో మాట్లాడారు. ఈ సందర్భంగా వేదికపై సీఎం డప్పు కొట్టారు. అనర్హుల పింఛన్లు తొలగిస్తుంటే రాజకీయాలు చేస్తున్నారన్న సీఎం త్వరలోనే నిరుద్యోగ భృతికి శ్రీకారం చుడతామని ప్రకటించారు.

#### అభివృద్ధి పథంలో రాష్ట్రం

ప్రతినెలా ఒకటో తేదీన గ్రామాలు కళకళలాడేందుకు పింఛన్లే ప్రధాన కారణమని సీఎం అన్నారు. పేదలను ఆదుకునేందుకు 'పేదల సేవలో' కార్యక్రమం చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పింఛన్లు సరిగా ఇవ్వలేదని ఇంకా వ్యవస్థలన్నీ పడకేశాయని ఆర్థిక వ్యవస్థ దెబ్బతిందని మండిపడ్డారు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని అన్నట్లుగానే విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దిశగా వెళ్తున్నామని నెలకు రూ.2,750 కోట్లు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. సంక్షేమ కార్యక్రమాలకు నాంది పలికామని సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామని సీఎం తెలిపారు.ప్రపంచస్థాయిలో పర్యాటకం: గోదావరి పుష్కరాలను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహిస్తామని సీఎం వెల్లడించారు. అలానే రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధిపై త్వరలో సమావేశ నిర్వహిస్తామని పర్యాటక ప్రాంతాలను ప్రపంచస్థాయిలో తీర్చిదిద్దుతామని అన్నారు. ఇంట్లో పెళ్లి చేయాలంటే 7 తరాలు చూస్తారని అలానే రాష్ట్రంలో నాయకుడు కావాలంటే గుడ్డిగా ఓటు వేయవద్దని సూచించారు. రాష్ట్రంలో జీరో పావర్టీ, మెరుగైన జీవన ప్రమాణాలుండాలని అన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు ప్రస్తుతం 510 సేవలు అందిస్తున్నామని రాబోయే రోజుల్లో 100 శాతం సేవలు అందిస్తామని సీఎం వెల్లడించారు.పేదలను చులకనగా చూస్తే అంతే: తల్లికి వందనం కింద రూ.10 వేల కోట్లు జమ చేస్తున్నామని ఇంక ఆగస్టు 15 నుంచి ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం కూడా అమలు చేస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. యోగాంధ్రలో 2 గిన్నిస్ రికార్డులు, 21 వరల్డ్ బుక్ రికార్డులు వచ్చాయని అన్నారు. పేదలకు పింఛన్లు సేవాభావంతో అందజేయడం ముఖ్యమని అలానే పేదలను చులకనగా చూస్తే వదిలిపెట్టనని ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. రాజకీయ ముసుగులో ప్రజాధనం దుర్వినియోగం సబబు కాదని అన్నారు. ఇంక రాష్ట్రంలో ఎవరైనా డ్రగ్స్, గంజాయి అమ్మితే తాటతీస్తానని సీఎం హెచ్చరించారు

# నేను సాఫ్ట్ అనుకుంటున్నారేమో

### తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు



**టీ మీడియా, జూలై 1 ,హైదరాబాద్ బ్యూరో :**నేను పేరుకే అధ్యక్షుడిని నేనెప్పటికీ కార్యకర్తను మీ సేవకుడినే.." అని బీజేపీ తెలంగాణ కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన ఎన్.రామచందర్ రావు అన్నారు. కార్యకర్తలే ఈ పార్టీకి నిజమైన సారథులని తెలిపారు.ఉమ్మడి ఏపీలో జనసంఘ్ అభ్యర్థి పోటీచేస్తే వెయ్యి ఓట్లు మాత్రమే వచ్చాయని, కమ్యూనిస్టు పార్టీ గెలిచింది. ఆనాడు జనసంఘ్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు టపాసులు కాల్చారు. ఇదేందని కమ్యూనిస్టులు అడిగితే గత ఎన్నికల కంటే ఎక్కువ ఓట్లు వచ్చాయని సంబురాలు చేసుకుంటున్నామని చెప్పారు.అదే ఉత్సాహంతో తెలంగాణలో 8 ఎమ్మెల్యే, 8 ఎంపీ, 3 ఎమ్మెల్సీ సీట్లను కైవసం చేసుకున్నాం. పార్టీ కోసం సైకిల్ పై రాష్ట్రమంతటా తిరుగుతూ ఎంతో కష్టపడ్డాం. బీజేపీ ఈ స్థాయికి వచ్చిందంటే ఎంతో మంది కార్యకర్తల, నాయకులు త్యాగాలున్నాయి. మీ చెమట కష్టంతోనే బీజేపీ ఎదిగింది. అందరి ఆశీస్సులతో నేను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవడం గర్వంగా ఉంది.ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవడం చాలా సంతోషంగా ఉంది. నక్సలైట్ల తూటాలకు బలైన బీజేపీ నాయకుల బలిదానాలవల్లే పార్టీ ఈ స్థాయికి ఎదిగింది. బీజేపీ మాస్ క్యాడర్ పార్టీ సిద్ధాంత బలమున్న పార్టీ. కలిసికట్టుగా పనిచేసి గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరేద్దాం.బీజేపీలో కొత్త, పాత అనే పంచాయితీ లేదు. నది ప్రవహించాలంటే కొత్త నీరు రావాల్సిందే. తెలంగాణ యువత రాజకీయాల్లోకి రావాల్సిందే. యువకుల్లారా మహిళలారా బీజేపీలోకి రండి. 33 శాతం రిజర్వేషన్ల అమలుతో మహిళలకు ఎన్నో అవకాశాలు రాబోతున్నాయ్. తెలంగాణ ప్రజలంతా బీజేపీవైపు చూస్తున్నారు. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు గెలుపే లక్ష్యంగా పనిచేస్తా. బీఆర్ఎస్, కాంగ్రెస్ వాట్సాప్ వర్సిటీలను పెట్టుకుని ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారు. స్వామి వివేకానంద చెప్పిన మాటలను గుర్తు తెచ్చుకుని పోరాడదాం. బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులకు దమ్ముంటే నేరుగా ఎదురుగా పోరాడదాం రండి. మీరు దమ్ములేని పిరికిపందలు కాబట్టే వెనుకుండి ఫేక్ న్యూస్ ప్రచారం, ట్రోల్ వంటివి చేస్తున్నారు. నేను క్రిమినల్ లాయర్ ను.. ఫేక్ న్యూస్ సూత్రధారులను బోనులో నిలబెట్టేందుకూ వెనుకాడను.రామచందర్ రావు సౌమ్యుడు కాదు ఏబీవీపీగా ఉన్నప్పుడే జైలుకు వెళ్లొచ్చినోడిని. పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నోడిని. కాళ్లు, చేతులు విరగ్గొట్టుకున్నా సిద్ధాంతాన్ని వీడకుండా పనిచేసినోడిని. నేను సౌమ్యుడినే.. యుద్ధంలోకి దిగితే యోధుడినే కత్తి దూయడంలో ముందుంటా. విద్యార్థులు, న్యాయవాదులతో, పేదల పక్షాన న్యాయ పోరాటం చేసినోడిని. ఇకపై తెలంగాణ ప్రజల పక్షాన అలుపెరగని పోరాటాలకు సిద్ధం. కలిసికట్టుగా అందరితో కలిసి పనిచేస్తా. బీజేపీని అధికారంలోకి తీసుకొస్తా" అని తెలిపారు.

## తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగుల వేతనాల్లో కోత



**టీ మీడియా, జూలై 1 ,హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న కొందరు ఉద్యోగులు వారి తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదని, అటువంటి వారికి ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారు.ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగుల వేతనాల్లో కోత విధించేందుకు నిర్ణయించారు. 10శాతం నుంచి 15శాతం వరకు వేతనాన్ని కట్ చేసి.. ఆ మొత్తాన్ని వారి తల్లిదండ్రుల ఖాతాల్లో జమ అయ్యే అంశాన్ని పరిశీలించాలని

మిగతా 3లో..

# నాణ్యమైన భోజనం అందించాలి

• జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**టీ మీడియా, జులై 1, వనపర్తి బ్యూరో :**
ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, వారికి భోజనాన్ని వడ్డించే ముందు సూపర్వైజర్లు తిని రుచి చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మర్రికుంట లో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని వంటశాలను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం మాత్రమే వడ్డించాలని సూచించారు. విద్యార్థులకు ఆహారాన్ని వడ్డించే ముందు సూపర్వైజర్లు తినే రుచి చూడాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచు కోవాలని సూచించారు. అనంతరం స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. నాణ్యమైన బియ్యం సరఫరా చేయకపోతే స్టాక్ ను అనుమతించవద్దని చెప్పారు. అదేవిధంగా, పాఠశాలకు సంబంధించి గతేడాది పదో తరగతి, ఇంటర్ విద్యార్థుల ఫలితాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించే విధంగా వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులు బట్టి విధానంలో కాకుండా ఫార్ములాలను అనుసరించి పాఠ్యాంశాలను నేర్చుకోవాలని సూచించారు. అలా చేయడం ద్వారానే గణితంలో మెరుగైన మార్కులను సాధించగలమని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ గణిత శాస్త్రానికి సంబంధించి కొన్ని ప్రశ్నలను అడిగి విద్యార్థుల ద్వారా సమాధానాలను రాబట్టారు. పాఠశాలలో నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను ప్రశ్నించిన కలెక్టర్, స్టాక్ వచ్చినప్పుడు



విద్యార్థులు కూడా చెక్ చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని హరిజనవాడ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు పట్టికను కలెక్టర్ తనిఖీ చేశారు. ఉపాధ్యాయులందరూ సరైన సమయానికి వస్తున్నారా అని ఆరా తీశారు. విద్యార్థుల మార్కులను పరిశీలించిన కలెక్టర్, వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. అదే విధంగాజిల్లా కేంద్రంలోని గాంధీనగర్లో ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారులు అంజి, వెంకటమ్మ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించగా కలెక్టర్ కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణంలో ఏమైనా సందేహాలు ఉంటే మోడల్ ఇందిరమ్మ గృహాన్ని సందర్శించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. జి సి డి వో శుభలక్ష్మి, హౌసింగ్ డిఈ విఠోబా, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# మీ సేవలోనే సర్టిఫికేట్‌లు జారీ చేసే వ్యవస్థ

• నూతన సేవలు ప్రారంభం




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మీ-సేవల విస్తరణలో మరో ముందడుగు వేసింది. ఇకపై వివాహ రిజిస్ట్రేషన్, మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్ సేవలను వీటిలోనే జారీ చేసే వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందుకు సంబంధించిన స్లాట్ బుకింగ్ వ్యవస్థనుప్రారంభించింది. మీ-సేవ లేదా ఆన్‌లైన్‌లో తెలంగాణ రాష్ట్రంలోని ఏ జిల్లా, గ్రామ వివరాలను సమర్పించి ఏదైనా భూమికి సంబంధించిన తాజా మార్కెట్ విలువను సులభంగా పొందవచ్చు. ఈ అప్లికేషన్?లను సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం 24 గంటల్లో పరిశీలిస్తుంది.

**ఇదొక కీలక అడుగు**
తాజా సేవలతో నిర్మాణ రంగం, స్థిరాస్తి వ్యాపారులకు ఈ సదుపాయం ఎక్కువగా ఉపయోగపడనుంది. వివాహ ఫొటోలు, చిరునామా, వయసు ధ్రువీకరణ సంబంధిత పత్రాలను సమర్పించి దరఖాస్తు చేసుకుంటే సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు (ఎస్ఆర్ఓ) నుంచి వివాహ ధృవీకరణ సర్టిఫికెట్‌ను నేరుగా జారీ చేస్తారు. తాజా సేవలపై డాక్టర్? బీఆర్? అంబేద్కర్? సచివాలయంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

**డిజిటల్ గవర్నెన్స్?**
తెలంగాణ రాష్ట్ర డిజిటల్ గవర్నెన్స్‌లో ఇదొక కీలక అడుగని, ఇప్పటికే మీ-సేవలో ఆర్‌టీఏ, ఇసుక బుకింగ్, పాన్ వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. టీ-ఫైబర్, అదనపు కియోస్కలను కూడా రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయనున్నట్లు మంత్రి శ్రీధర్? బాబు తెలిపారు. 150 కి పైగా ప్రభుత్వ సేవలను ఇప్పటికే అందిస్తున్న విషయం తెలిసిందే.

**మీ సేవ ద్వారా ప్రస్తుతం పొందే పత్రాలు**
పౌరుల పేరు మార్పిడి, కుల, ఆదాయం ధ్రువీకరణ పత్రాలు,వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్,?స్టడీ గ్యాప్ సర్టిఫికెట్,మైనారిటీ ధ్రువీకరణ,ఆధార్ సంబంధిత సేవలు,క్రీమీలేయర్, నాన్ క్రీమీలేయర్, రెసిడెన్సీసర్టిఫికేట్(లోకల్‌క్యాండిడేట్),ఖాస్రా,పహాణీలవంటిపాతధ్రువీకరణపత్రాలు,ఆర్వోఆర్-1(బి) సర్టిఫైడ్ కాపీలు,జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు,విద్యుత్ బిల్లుచెల్లింపులు,నీటిబిల్లుచెల్లింపులు,
లెర్నర్స్ లైసెన్స్ దరఖాస్తు,ఆస్తి పన్ను చెల్లింపు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యం

• ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**టీ మీడియా, జులై 1 మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ కార్పొరేటర్లు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళున్నామని తెలిపారు.

## 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

• జిల్లా ఎస్పీ వి.శ్రీనివాస రావు



**టీ మీడియా జులై 1. మెదక్ జిల్లా ప్రతినిధి :**
మెదక్ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని (జులై 01వ తేది నుండి 31 వ తేదీ వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని మెదక్ జిల్లా ఎస్పీ. డి.వి. శ్రీనివాస రావు తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లాలో ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేకకార్యక్రమాలుచేపట్టరాదనిఎస్.పి. హెచ్చరించారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని పేర్కొన్నారు.

## శ్రీవాణి కుటుంబాన్ని పరామర్శించిన దొమ్మటి



**టీ మీడియా, జులై 1, వరంగల్ బ్యూరో:**
జూన్ 30 రోజున పరకాల మండల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మలకపేట యందు నిన్న ఆత్మహత్య చేసుకున్న పరకాల రాజుపేటకు చెందిన 10వతరగతి చదువుతున్న ఏకు శ్రీవాణిలి కుటుంబాన్ని పరామర్శించి ఆత్మహత్య గల కారణాలను తెలుసుకొని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు, %=%అక్కడ ఉన్న వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పినారు. ఎన్ ఎస్ యు ఐ టిపిసిసి మాజీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య వారి వెంట కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు బొచ్చు చందర్, బీసీ సంక్షేమ శాఖ పరకాల నియోజకవర్గ అధ్యక్షులు ఆముదాల పెల్లి మల్లేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్స్ మడికొండ సంపత్, పసుల రమేష్ మార్క రఘుపతి మాజీ రాష్ట్ర నాయకులు డా,మడికొండ.శ్రీను, చిన్నల గోనాథ్, గొట్టె రమేష్,బొచ్చు రవి, బొచ్చు జితేందర్,, నియోజకవర్గ మండల కాంగ్రెస్ నాయకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మండల,జిల్లా నాయకులు ఉన్నారు.

## డాక్టర్స్ కు సన్మానం



**టీ మీడియా,జులై 1,గోదావరిఖని :**
జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశానుసారంగా మంగళవారం డాక్టర్స్ డే ను పురస్కరించుకొని గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో వైద్య సేవలు అందిస్తున్న పలువురు ప్రైవేటు,ప్రభుత్వ వైద్యులను కలిసి పవిత్ర వైద్య వృత్తి కేవలం ఉద్యోగం కాదు ప్రజల ప్రాణాలను కాపాడే ప్రాణదాతలని అన్నారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని లక్ష్మీ నగర్ 48వ డివిజన్ పరిధిలో వైద్య సేవలు అందిస్తున్న రామగుండం మాజీ మేయర్ డాక్టర్ అనిల్ కుమార్,పలువురు వైద్యులను రామగుండం 48వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ పొన్నం విద్య లక్ష్మణ్ గౌడ్ జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా వారందరినీ కలిసి,ప్రజలకు చేస్తున్న వైద్య సేవలను ప్రశంసించారు. శాలువాతో ఘనంగా సత్కరించి వారికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.

## సింగరేణిలో పదవి విరమణ



**టీ మీడియా,జులై 1,గోదావరిఖని :**
సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె2,2ఎ ఇంక్లైన్ లో సేఫ్టీ కమిటీ లో ఏఐటియుసి వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు నిర్వహించి,ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీ జఫ్రుల్లాఖాన్ 37 సంవత్సరాలు కంపెనీ సర్వీస్ పూర్తి చేసుకుని పదవి విరమణ చేసిన సందర్భంగా మంగళవారం గనిపై ఏఐటియుసి పిట్ కమిటి ఆద్వర్యంలో జఫ్రుల్లాఖాన్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను,పాల్గొని పదవి విరమణ శుభాకాంక్షలు తెలపడం తో పాటు వారి శేష జీవితం ఆరోగ్యం గా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిడికె2,2ఎ ఇంక్లైన్ పిట్ కార్యదర్శులు పోన్నాల వెంకటయ్య,కారంపూరి వెంకన్న,మైన్స్ సేఫ్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగుల నూతన కమిటీ ఎన్నిక



**టీ మీడియా, జులై 1,వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యోగులకు సంబంధించిన కార్యాచరణ తదితల అంశాలపై సమావేశంలో చర్చించడం జరిగింది. అలాగే నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీ జిల్లా అధ్యక్షులుగా పి భరత్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జి.వినోద్ సాగర్, ఉపాధ్యక్షులుగా భాస్కర్, పవన్ కళ్యాణ్, వెంకటేష్, కోశాధికారిగా నరసింహ, రామకృష్ణ, సహాయ కార్యదర్శిలుగా వీ.రవి సాగర్ , మహేష్, ప్రతాప్, కమిటీ మెంబర్లుగా గోవిందు, లక్ష్మి, సంతోష్, నాగరాజు, సత్యమ్మ, సరోజ, తదితరులు నూతన కమిటీగా ఎన్నిక కావడం జరిగింది. నూతన కమిటీకి పలు సంఘాల ఉద్యోగాలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మద్యం పై నిషేధాజ్ఞలు కొనసాగింపు

• డ్రోన్, డిజె సౌండ్స్ పై చర్యలు
• పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



**టీ మీడియా,జులై 1,గోదావరిఖని :**
సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల,పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి దని,మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారురామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు రామ గుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచి ర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) నుండి (ఎఫ్),22 (2) (ఏ),(బి),22 (3) సిటీ పోలీస్ యాక్ట్,1348 ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్ట 1861 ప్రకారం తేది ఆమలులో వుంటుంది.అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు,రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు,కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.



## అభివృద్దే నా ప్రధమ కర్తవ్యం

• ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

**టీ మీడియా, జులై1,మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకోవడం, వెంటనే పరిష్కారం అందించడం లక్ష్యంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద ప్రతీరోజు ఉదయం తన నివాసంలో ప్రజలకు అందుబాటులో వుంటూ వారితో మిఖా ముఖా-ముఖి కార్యక్రమం నిర్వహిస్తారు. ఇందులో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల ప్రజలు పాల్గొని డ్రైనేజ్, రోడ్లు, మంచినీటి సరఫరా, విద్యుత్ సమస్యలు, పింఛన్లు, హౌసింగ్, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమస్యలు ఎమ్మెల్యే కి వివరించారు. ప్రతీ ఒక్కరి ఫిర్యాదును శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే , సంబంధిత శాఖ అధికారులను టెలిఫోన్ ద్వారా సంప్రదించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ప్రజల సమస్యలు నా సమస్యలే. ప్రతి ఒక్కరు నన్ను నమ్మి వచ్చిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం నా బాధ్యత. నేను ప్రజల అభిప్రాయాలను శ్రద్ధగా విని, వారితో కలిసి సమస్యలకు శాశ్వత పరిష్కారాల కోసం కృషి చేస్తాను." అని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యువత, సంక్షేమ సంఘాల నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వైద్యులు రోగులకు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాలి

• జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**టీ మీడియా, జులై 1,వనపర్తి బ్యూరో :**
వైద్యులు ఆసుపత్రికి వచ్చే రోగులకు చికిత్స చేయడమే కాకుండా, మంచి మాటలతో వారిలో మానసిక ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంపొందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. జూలై 1వ తేదీ జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం నర్సింగాయపల్లి గ్రామ పరిధిలో ఉన్న ఎం సి హెచ్ లో నిర్వహించిన వేడుకలకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని మెడికోస్ బ్లడ్ డొనేషన్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన మెడికోస్ బ్లడ్ డొనేషన్ క్లబ్ నిర్వాహకులను కలెక్టర్ అభినందించారు. మున్ముందు రోజుల్లో కూడా క్లబ్ తరఫున ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టాలని వైద్య విద్యార్థులను అభినందించారు. కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు ఆసుపత్రికి వచ్చే రోగులకు చికిత్స చేయడమే కాకుండా, మంచి మాటలతో వారిలో మానసిక ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంపొందించాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు చికిత్స చేయడంతో పాటు అసలు రోగాల బారిన పడకుండా వారి ఆరోగ్యం బాగుండేలా రెండు మూడు వైద్య సలహాలు కూడా ఇవ్వాలని చెప్పారు. ఇలా చొరవ తీసుకొని పని చేసినప్పుడే మంచి సమాజాన్ని నిర్మించగలమని అన్నారు. సేవలో ముందుంటే పేరు ప్రతిష్టలు వాటి అంతటవే వస్తాయని చెప్పారు. ముఖ్యంగా వైద్య వృత్తిలో ఉన్నవారు ఎక్కడ ఉన్న ఆ స్థానిక భాషను నేర్చుకోవడం చాలా ముఖ్యమని, భాష నేర్చుకోవడం ద్వారా రోగులతో సులువుగా మాట్లాడగలరని వారి బాధలను అర్థం చేసుకోగలరని చెప్పారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కలెక్టర్ సమక్షంలో వైద్య విద్యార్థులు కేక్ కట్ చేశారు. అనంతరం కలెక్టర్ నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్ భవనాన్ని ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ కిరణ్మయి, జిజిహెచ్ సూపరింటెంట్ రంగారావు, ఇతర వైద్యాధికారులు, వైద్య విద్యార్థులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## మెడికల్ షాపులో పోలీస్ తనిఖీలు




**టీ మీడియా, జులై 1 ,వరంగల్ బ్యూరో :**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ డ్రగ్ కంట్రోల్ టీం అందిన సమాచారం మేరకు ఈరోజు పోలీసులు స్థానిక డ్రగ్ అధికారి కిరణ్ తో రంగశాయి పేట లోని ఆయుష్ మందుల షాపులో విస్తృతమైన తనిఖీలు చేయగా మత్తు కలిగించే ప్రభుత్వ నిషేధిత దగ్గు మందులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు పెద్ద ఎత్తున నిషేధిత దగ్గు మందులను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసారు. ఈ తనిఖీల్లో ఆర్. ఐ శివ కేశవులు, ఆర్. ఎస్. ఐ మనోజ్, పూర్ణ, నాగరాజు తో యాంటీ డ్రగ్స్ కంట్రోల్ వింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో నివాళులు



**టీ మీడియా, జూన్ 1,వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణ పీర్లగుట్టలో మానాజిపేట చంద్రమ్మ అంత్యక్రియలలో రజక సంఘం సభ్యులు భౌతిక కాయానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. వనపర్తి జిల్లా రజక సంఘం గౌరవ అధ్యక్షులు తేనేటి ఆంజనేయులు, వనపర్తి జిల్లా రజక సంఘం సహాయ కార్యదర్శి దాసరాజు మహేష్, వనపర్తి టౌన్ రజక సంఘం మాజీ కార్యదర్శి డి శ్రీనివాసులు, చిన్న శ్రీను, పీర్లగుట్ట భీముడు, కంచరపల్లి అంజి,టౌన్ రజక సంఘం ఉపాధ్యక్షులు పరశురామ్, వనపర్తి పట్టణ రజక జనసేవ సంఘం అధ్యక్షులు కరాటే శేఖర్ పాల్గొన్నారు.

## పాఠశాల పిల్లలకు పలకలు పంపిణీ



**టీ మీడియా, జులై 1, వనపర్తి బ్యూరో :**
పెబ్బేరు పట్టణంలోని 2వ వార్డులో పెబ్బేరు మండల ఎంఐఎం పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు జయరాజ్ ఆధ్వర్యంలో అంగన్ వాడి స్కూల్ పిల్లలకు పలకలు బలపలు బాక్సు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్, బీఎస్పీ పార్టీ పెబ్బేరు మండల అధ్యక్షుడు ఎర్రం భారత్, ఎంఐఎం పార్టీ జనరల్ సెక్రెటరీ అమెర్, జాయింట్ సెక్రటరీ మస్తాన్, అంగన్ వాడి స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత

• జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**టీ మీడియా, జులై 1 ,మెదక్ జిల్లా ప్రతినిధి :**
క్షేత్రస్థాయి పర్యటనలో టేక్మాల్ మండలం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వసతిగృహాన్ని , బీసీ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ పరిశీలించారు. వంటగది, మరుగు దొడ్లను, విద్యార్థులు నిద్రించే రూమ్లను , పరిశీలించిన అనంతరం స్టోర్ రూమ్ను తనిఖీ చేసి కోడి గుడ్ల బరువు ను పరిశీలించారు. అదేవిధంగా పల్లీల నాణ్యత, ఆయిల్ ప్యాకెట్ తయారి తేదీలను పరిశీలిస్తూ, వస్తువులను దిగుమతి చేసుకున్నప్పుడు పరిశీలించి తీసుకోవాలని తెలియజెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూముందుగా విద్యార్థులు తృప్తిగా భోజనం చేయాలంటే మెనూ పగడ్బందీగా అమలు చేయాలన్నారు .విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం నాణ్యమైన భోజనానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే చదువుపై మరింత శ్రద్ధ పెరుగుతుంది. చెప్పారు. విద్యార్థులతో మాట్లాడే మెనూపై వారి ఇష్ట ఇష్టాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సామర్థ్యాలు పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు .అనంతరం బీసీ సంక్షేమ శాఖ గృహాన్ని పరిశీలించారు. తాసిల్దార్ కార్యాలయంలో భూభారతి రెవిన్యూ సదస్సులు నిర్వహించి తీసుకున్న దరఖాస్తుల ఆన్లైన్ మాడ్యూల్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ ప్రగతి పై సమీక్షించిన కలెక్టర్ రాహుల్ రాజ్

**టీ మీడియా ,జూలై 1, మెదక్ జిల్లా ప్రతినిధి :**



వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు విద్యా ,వైద్యం, పౌరసరఫరాల శాఖల ప్రగతిపై సంబంధిత జడ్పీ సీఈఓ ఎల్లయ్య, తో కలిసి కలెక్టర్ సమీక్షించారు.కలెక్టర్ మాట్లాడుతూ విద్యాశాఖ ద్వారా చేపట్టిన బడిబాట కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని, డ్రాప్ అవుట్ , ఎన్రోల్మెంట్ పై దృష్టి సారించాలన్నారు ,మన ఊరు మనబడి కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మత్తులు విషయంలో చర్యలు తీసుకోవాలి అన్నారు , రెండుసార్లు ఆర్ బి ఎస్ కే ద్వారా సంక్షేమ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు,వంట చేసే సిబ్బందికి , వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు .సీఎంఆర్ డెలివరీ విషయంలో పౌరసరఫరాల శాఖ ద్వారా ప్రగతిని సాధించాలన్నారు.అన్ని సంక్షేమ పాఠశాలల్లో నాణ్యమైన మెనూ పరిశుభ్రంగా తయారు చేయాలని, వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని వేడి ,వేడి ఆహార పదార్థాలు వడ్డించాలన్నారు తప్పనిసరిగా అన్నం కూరలపై మూతలు ఉండాలన్నారు ,ఫుడ్ ఇంచార్జ్ తప్పనిసరిగా రుచి చూసిన తర్వాత వడ్డించడం అనేది జరగాలన్నారు.అలా జరిగిన పక్షంలో మెనూ నాణ్యత పరిశీలించడంతోపాటు ఫుడ్ పాయిజింగ్ జరగకుండా నివారించవచ్చని తెలిపారు. ఫుడ్ టెస్టింగ్ విషయంలో రిజిస్టర్ ఏర్పాటు చేసి వంట రుచి చూసిన వారి వివరాలను తప్పనిసరిగా రాయలన్నారు సంక్షేమ పాఠశాలల్లో స్టోర్ రూమ్ పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు కిచెన్ కు ఉపయోగించే సామాగ్రి, కూరగాయలను భద్రపరచి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు . టెండర్ ద్వారా హాస్టల్కు సరఫరా చేసే వస్తువులు నాణ్యత లోపిస్తే రిటన్ చేయాలన్నారుఈ కార్యక్రమంలో డిఇఓ రాధా కిషన్, ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, బి డబ్ల్యు ఓ హైమావతి, మైనార్టీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్ ఇతర సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికై బిఆర్ఎస్‌కి మద్దతు

- 5,20వార్డుల పర్యటనలో అధ్యక్షులు పి.రమేష్ గౌడ్

**టీ మీడియా, జులై 1, వనపర్తి బ్యూరో :**



నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు స్థానిక సంస్థల ఎన్నికల కోసం శ్రేణులను సమాయత్తం చేస్తూ 5,20 వార్డులలో ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని అండగా ఉంటామని అన్నారు.పట్టణంలో జరిగిన రోడ్ల విస్తరణతో, చెరువుల పునరుద్ధరణ,పార్కుల సుందరీకరణ,విద్యా వైద్యం కోసం ఏర్పాటు చేసిన సంస్థలతో అభివృద్ధితో పాటు సుందరంగా తయారు అయ్యిందని ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మరోసారి మున్సిపల్ ఎన్నికలలో బి.ఆర్.ఎస్ పార్టీకి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,అధ్యక్షులు పి.రమేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేసినామా అని ప్రజలు తీవ్ర నిరాశ,నిస్పృహలతో ఉన్నారని అన్నారు.ఇచ్చిన హామీలు ఆసరా పింఛన్లు, మహిళలకు 2500,గ్యాస్ సబ్సిడీ,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లేవని అన్నారు.ప్రజలు మరోసారి కె.సి.ఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారని అన్నారు.సోమవారం నుండి తిరిగిన వార్డులలో ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందని రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ విజయదుందుభి మోగిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,ప్రధాన కార్యదర్శి గంధం.పరంజ్యోతి,మాజీ కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, ఉంగ్లం. తిరుమల్,రమేష్నాయక్,స్టార్.రహీమ్,గులాం ఖాదర్ ఖాన్, సూర్యవంశం. గిరి,జోహెబ్ హుస్సేన్, ఇమ్రాన్,వార్డ్ అధ్యక్షులు రవి కుమార్,చంద్రయ్య,సయ్యద్.జహంగీర్.ఎర్ర. శ్రీనివాసులు, సునీల్ వాల్మీకి,బొడ్డుపల్లి. సతీష్, నందిమల్ల. రమేష్, ప్యాట.తిరుపతయ్య,ప్రేమ్ కుమార్, ఎ.కె. పాషా, బెంగాలీ.రఘు,మునికుమార్, గోకం.శివ,రామస్వామి,రామ్ చంద్రయ్య,మహిళా అధ్యక్షురాలు నాగమ్మ, నల్లవత్తుల. వెంకట్ ఉందేకోటి.కృష్ణ,తోట.శ్రీను, జావేద్, జానకి రామ్, ఆంజనేయులు, బోయ.లక్ష్మీ, షాహిన్, షాహిద్, దేవమ్మ , తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చి మొక్కలను తొలగించిన వజ్రాల రమేష్

**టీ మీడియా, జులై 1, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలోని 24 వార్డులో రోడ్లపై ఉన్న చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను మంగళవారం ప్రజా నాయకులు, ప్రజా సేవకులు వజ్రాల రమేష్ తన సొంత ఖర్చులతో జెసిపితో శుభ్రం చేయించారు. వర్షాకాలంలో ఈగలు, దోమల బెరద నుంచి రక్షణ పొందేందుకు శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు వజ్రాల రమేష్ ను అభినందించారు.



## డాక్టర్లకు ఘన సన్మానం

**టీ మీడియా,జులై 1,గోదావరిఖని :**

డాక్టర్స్ డే సందర్భంగా మంగళవారం రామగుండం నియోజకవర్గ శాసనస భ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామగుండం నియోజ కవర్గానికి చెందిన ప్రభుత్వ,ప్రైవేట్ హాస్పిటల్ల డాక్టర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్లతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి సేవలను గౌరవిస్తూ ప్రతి ఒక్క డాక్టర్ ల ను శాలువాతో సత్కరించి గిఫ్టులు అందించారు. వైద్య వృత్తి అనేది ఒక నిరంతర సేవా మార్గమని,మానవత్వాన్ని కాపాడే గొప్ప బాధ్యత అని ఎమ్మెల్యే తన ప్రసంగంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కార్పొరేటర్లు డివిజన్ నాయకులు,వైద్య శాఖ ప్రతినిధులు,పలువురు ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు. డాక్టర్లు ఈ సన్మానాన్ని గుర్తుగా భావిస్తూ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

## లలిత సహస్రనామ స్తోత్ర పారాయణం

**టీ మీడియా,జులై 1, గోదావరిఖని:**



లలిత సహస్రనామ స్తోత్ర పారాయణం పఠిస్తే ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్తాయి అని ఆధ్యాత్మికురాల్లు ఇరుకుల సత్యవతి,తణుకు మంజుల తెలిపారు.వారాహి నవరాత్రుల్లో భాగంగా గోదావరిఖని కళ్యాణ్ నగర్ లోని ఇందారపు సునీత శంకర్ గృహంలో ఏర్పాటు చేసిన లలిత సహస్రనామ స్తోత్ర పారాయణం సత్యవతి,మంజుల ఆధ్వర్యంలో నిర్వహించారు.అమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహించారు, అమ్మవారి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం సత్యవతి,మంజుల మాట్లాడారు.శ్రీ లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం అనేది లలితా దేవిని స్తుతిస్తూ చేసే ఒక పవిత్రమైన పారాయణ. దీనిని చేయడం వల్ల లలితా దేవి అనుగ్రహం లభిస్తుందని,కోరికలు నెరవేరుతాయని,ఈ స్తోత్రం శక్తి ఆరాధనలో,శ్రీవిద్యలో చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది అని తెలిపారు.ఈ స్తోత్రం పారాయణం చేయడం ద్వారా లలితా దేవి యొక్క అనుగ్రహం లభిస్తుందని, భక్తుల కోరికలు నెరవేరుతాయని,లలితా సహస్రనామం శక్తి ఆరాధనలో ఒక ముఖ్యమైన భాగం.ఇది దేవిని వివిధ రూపాలలో స్తుతించి,ఆమె శక్తిని ఆరాధించడానికి ఉపయోగపడుతుంది. శ్రీవిద్యలో లలితా సహస్రనామ స్తోత్రం చాలా ముఖ్యమైనది.ఇది శ్రీచక్రానికి సంబంధించిన మంత్రాలలో ఒకటిగా పరిగణించబడుతుంది, మానసిక ప్రశాంతత:ఈ స్తోత్రాన్ని పారాయణం చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని, ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు.పారాయణంలో పాల్గొన్న మహిళలకు వాయినం ఇవ్వడం జరిగింది.కాగా సునిత శంకర్ మాట్లాడుతూ..అమ్మవారి కటాక్షంతో ప్రతి కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని తెలిపారు.

## ఆపదలో చేయూత సీఎం సహాయనిధి

- నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, జులై 1,మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిజాంపేట్ సిహెచ్. శ్రీనివాసా రావు గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదు అని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 2,50,000/- ఎల్ వో సి మంజూరి పత్రాలను శ్రీనివాసా రావుకి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కుల మల్లేష్ యాదవ్, దూసకంటి పద్మ రావు, గోపాల్ యాదవ్, సంజీవ రెడ్డి, అంజాద్, నర్సింగ్ రావు, ఎండీ . షకీల్ ఉద్దీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లు, అధికారులతో అదనపు కలెక్టర్ సమావేశం

**టీ మీడియా ,జులై 1, మెదక్ జిల్లా ప్రతినిధి:**



కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం ఆయన రెవెన్యూ, పౌర సరఫరాలు, రైస్ మిల్లర్ల ప్రతినిధులతో రబీ కొనుగోలు ప్రక్రియ సంబంధించి బ్యాంక్ గ్యారంటీలు, సీఎంఆర్ డెలివరీ పై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి. జిల్లాలో 36 రైస్ మిల్లులను గుర్తించామని, మిల్లులకు సంబంధించి బ్యాంకు గ్యారెంటీ రెండు రోజుల్లోగా అందించాలని అన్నారు. . గడువులోగా సీఎంఆర్ డెలివరీ పూర్తిచేయాలనిమిల్లర్లనుఆదేశించారు.మిల్లులవారీగా కేటాయించిన ధాన్యం ఇప్పటివరకు అప్పగించిన బియ్యం వివరాలను తెలుసుకున్నారు. డెలివరి ప్రక్రియను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్, డిఎం సివిల్ సప్లై జగదీష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంట్రా పనులనుపూర్తి చేయాలి...

- నాణ్యత పరీక్షలను రెట్టింపు చేయాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**టీ మీడియా,జులై 1, పెద్దపల్లిబ్యూరో :**



జిల్లాలో చేపట్టిన పెండింగ్ త్రాగు నీటి ఇంట్రా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షఅన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లాకలెక్టరేట్లో మిషన్భగీరథఇంట్రా త్రాగునీటిసరఫరాపై, సంబంధిత అధికారులతో రివ్యూనిర్వహించారు. అంతర్గం,పాలకుర్తి, మంథని ,కమాన్ పూర్,ముత్తారం, రామగిరి మండలాల్లోని గ్రామాల్లో పెండింగ్ ఉన్న ఇంట్రా మిషన్ భగీరథ పనులకు సంబంధించి చేపట్టిన పనుల పురోగతి వివరాలను కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...పెద్దపల్లి జిల్లాలో పెండింగ్ ఉన్న ఇంట్రా మిషన్ భగీరథ పనుల పూర్తి కు దృష్టి సారించాలని,ఫిబ్రవరి నెలలో మంజూరు చేసిన ఇంట్రా పనులు ఇంకా పూర్తి కాకపోవడం పట్ల కలెక్టర్ కొంత అసంతృప్తి వ్యక్తం చేశారుమంథని ప్రాంతంలో త్రాగునీటి సరఫరా లో ఉన్న ఇబ్బందులు గురించి గ్రామాల వారీగా నివేదిక తయారుచేసి,అందించాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపెల్లి జిల్లాలో మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరా కాకుండా పాత గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థల ద్వారా ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల జాబితా తయారు చేసి వాటి పునరుద్ధరణ అవకాశాల పై రిపోర్ట్ అందించాలని అన్నారు.వర్షాకాలం నాలుగు నెలల పాటు నీటి నాణ్యత పరీక్షలను రెట్టింపు చేయాలని,గ్రామంలోని పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకుంటూ ఓవర్ హెడ్ నీటి ట్యాంకులను ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు.డ్రైనేజీ సమీపంలో ఉన్న త్రాగునీటి లైన్ల భారీ వర్షాల సమయంలో మిక్స్ కాకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ హాస్టల్స్ లకు సమృద్ధిగా త్రాగునీటి సరఫరా ఉండేలా చూడాలని,ప్రతి సంక్షేమ హాస్టల్ వద్ద త్రాగునీటి సరఫరా పరిస్థితులను మిషన్ భగీరథ అధికారులు స్వయంగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.అంగన్వాడీ కేంద్రాలు,ప్రభుత్వ పాఠశాలలకు నీటి సరఫరా ఉండేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య,ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ధర్మకర్త కిష్టయ్య గుండెపోటుతో మరణం

**టీ మీడియా జూలై 1 మెదక్ జిల్లా ప్రతినిధి:**



మాజీ ధర్మకర్త కిష్టయ్య భౌతికానికి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, బిఆర్ఎస్ మెదక్ నియోజకవర్గం ఇన్చార్జి కంటారెడ్డి తిరుపతిరెడ్డి కిష్టయ్య కుటుంబానికి యాభైవేలు (50,000) ఆర్థిక సాయం అందజేసిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డికిష్టయ్య కుటుంబానికి కంటరెడ్డి తిరుపతి రెడ్డిఆర్థిక సాయం (50,000రూపాయలు కిష్టయ్య కుటుంబానికి అందజేయడం జరిగింది కిష్టయ్య కుటుంబానికి మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు నాయకులు కలిసి 1,50,000 లను కిష్టయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. మొత్తం 2,50,000 లను కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయడంతో పాటు కిష్టయ్య కుటుంబానికి అన్ని విధాలుగా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటదని భరోసా ఇవ్వడం జరిగింది.ఏడుపాయల దేవస్థానం మాజీ ధర్మకర్త బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కిష్టయ్య గుండెపోటుతో సోమవారం మరణించడం చాలా బాధాకరమని వారు లేని లోటు పార్టీకి తీరనిలోటు అని మెదక్ బిఆర్ఎస్ పార్టీ మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మాజీఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి కంటారెడ్డి తిరుపతిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.. పాపన్నపేట మండల పాత లింగాయిపల్లి గ్రామానికి చెందిన ఏడుపాయల దేవస్థానం మాజీ ధర్మకర్త బిఆర్ఎస్ పార్టీ నాయకులు కిష్టయ్య భౌతిక కాయనికి నివాళులర్పించి కిష్టయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించి నివాళులు అర్పించడం జరిగింది. కిష్టయ్య భార్య రాణిని ఓదార్చి పార్టీ పరంగా అన్నివిధులు గా అండగా ఉంటాం అని మనోధైర్యనీ కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మాజీ రైతుబంధు జిల్లా అధ్యక్షులు సోములు ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలా గౌడ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు జగన్నారు, మండల నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులునాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.వి.పట్టాభిరామ్ కన్నుమూత



**టీ మీడియా, జూలై 1 ,హైదరాబాద్ బ్యూరో :** ప్రముఖ మనస్తత్వవేత్త డాక్టర్ బి.వి పట్టాభిరామ్(75) కన్నుమూశారు. సోమవారం రాత్రి 10.30 గంటల సమయంలో గుండెపోటు రావడంతో బంజారా హిల్స్ ఒమేగా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆయన ప్రముఖ ఇంద్రజాలికుడిగా, మానసిక వైద్యుడిగానూ ప్రసిద్ధి. ఆయనకు భార్య జయ, కుమారుడు ప్రశాంత్ ఉన్నారు.పట్టాభిరామ్ భార్య కూడా వ్యక్తిత్వ వికాస నిపుణురాలిగా పేరు పొందారు. పట్టాభిరామ్ పార్థివదేహాన్ని ఖైరతాబాద్‌లోని స్వగృహంలో ఉంచారు. బుధవారం ఉదయం 9 గంటల నుంచి అభిమానుల సందర్శనార్థం ఉంచనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు జూబ్లీహిల్స్ లోని మహాప్రస్థానంలో ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి.బీవీ పట్టాభిరామ్, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన 'రావ్ సాహెబ్' భావరాజు సత్యనారాయణ సంతానంలోని పదిహేను మందిలో ఒకరు. కౌమారదశలో కాలి వైకల్యంతో కలిగిన ఆత్మన్యూనతా భావాన్ని జయించి తనని తాను ఇంద్రజాలికుడిగా, రచయితగా తీర్చిద్దుకున్నారు. కాకినాడలో ఉన్నత విద్య చదువుతున్న రోజుల్లో ఎంబేర్ రావు అనే ఇంద్రజాలికుడి నుంచి ఆ విద్యను నేర్చుకున్నారు. ఆ తర్వాత హైదరాబాద్‌లోని ఆహార సంస్థలో ఉద్యోగం చేసే రోజుల్లోనూ సాధన చేసేవారు. 1970 దశకం నాటికి స్వతంత్రంగా రెండుమూడు గంటలపాటు ప్రేక్షకులను కదలనీయకుండా ఇంద్రజాలం ప్రదర్శించే స్థాయికి పట్టాభిరామ్ ఎదిగారు.మూఢనమ్మకాలపై ప్రజలను జాగృతం చేస్తూ : 1984లో హైదరాబాద్‌లో కళ్లకు గంతలు కట్టుకుని రవీంద్రభారతి నుంచి చార్మినార్ వరకు స్కూటర్ నడిపి ఇంద్రజాల విద్యలో తెలుగునేలపై కొత్త అధ్యాయాన్ని రచించారు. చేతబడి వంటి మూఢనమ్మకాలపై ప్రజలను జాగృతం చేసే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించారు. హిప్నాటిజాన్ని ప్రచారంలోకి తీసుకొచ్చి పలు రుగ్మతలను పోగొట్టవచ్చని నిరూపించారు. అప్పటి సీఎం ఎన్టీఆర్ ప్రోత్సాహంతో ఇంద్రజాలాన్ని జోడించి ప్రభుత్వ పథకాలకు, మద్యపాన నిషేధం వంటి కార్యక్రమాలకు ప్రచారం కల్పించారు. గోదావరి వరదల సమయంలో బాధితుల కోసం ప్రదర్శనలు ఇచ్చి తన మానవత్వాన్ని చాటుకున్నారు.పలు సినిమాల్లోనూ నటించి : దూరదర్శన్‌లో కొన్ని సీరియళ్లతో పాటు పలు సినిమాల్లోనూ నటించారు. జంధ్యాల దర్శకత్వంలో రూపొందిన 'రెండురెళ్లు ఆరు'లోనూ డాక్టర్ పట్టాభిరామ్‌గానే కనిపించారు. ఈ క్రమంలో సినీ ప్రముఖులు శోభన్ బాబు, అక్కినేని నాగేశ్వరరావు, జయసుధ, జయప్రద, రాజేంద్రప్రసాద్ తదితరులు ఆయనకు అభిమానులుగా మారిపోయారు. పలు పత్రికల్లో బీవీ పట్టాభిరామ్ వ్యక్తిత్వ వికాస వ్యాసాలు రాశారు.



## కృత్రిమ మేధస్సు పై ప్రధమంగా సమీక్షా సమావేశం

**టీ మీడియా,జులై 1, గోదావరిఖని :**

రామగుండం ఎన్టిపిసి లో కృత్రిమ మేధస్సు పై టెక్నాలజీపై మొట్టమొదటి కమ్యూనికేషన్ వర్క్‌షాప్‌ను నిర్వహించడం జరిగింది. రామగుండం ఒక మార్గదర్శక చొరవలో, ఎన్టిపిసి రామగుండం మంగళవారం ఇడిసి మిలీనియం హాల్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎఐ,టెక్నాలజీపై మొట్టమొదటి కమ్యూనికేషన్ వర్క్‌షాప్‌ను నిర్వహించింది.ఈ వర్క్‌షాప్‌ను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామగుండం, తెలంగాణ,చందన్ కుమార్ సమంత నాయకత్వంలో నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రముఖ అతిథి వక్త శ్రీ కిరుబా శంకర్, వ్యవస్థాపకుడు,సోషల్ మీడియా కన్సల్టెంట్, ప్రొఫెషనల్ స్పీకర్,5 పుస్తకాల రచయిత, డిజిటల్ మార్కెటింగ్ ప్రొఫెసర్,పోడ్‌కాస్టర్, సేంద్రీయ రైతు ఉన్నారు. 24 సంవత్సరాల అనుభవంతో 21 దేశాలలో 700 కి పైగా చర్చలు జరిపిన కిరుబా శంకర్ ప్రొఫెషనల్ కమ్యూనికేషన్, డిజిటల్ వ్యూహాలలో కృత్రిమ మేధస్సు పై రూపాంతర ప్రభావంపై లోతైన అంతర్దృష్టులను పంచుకున్నారు.ఈ వర్క్‌షాప్ ప్రముఖుల చే జ్యోతి వెలిగించి సాంప్రదాయకంగా ప్రారంభమైంది.ప్రారంభ చిరునామాలో,సి.కె.కృత్రిమ మేధస్సు వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని,స్వీకరించడం యొక్క ప్రాముఖ్యతను సమంత వివరించారు ముఖ్యంగా ఏజిఎం లు,జిఎంల తో కూడిన సీనియర్ నాయకత్వ బృందానికి.ప్రతి ఒక్కరూ తమ జ్ఞానాన్ని నిరంతరం నవీకరించాలని,అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ల్యాండ్‌స్కేప్‌కు అనుగుణంగా ఉండటానికి భవిష్యత్-సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. ఆకర్షణీయమైన సెషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క ముఖ్య అంశాలను కవర్ చేసింది,వీటిలో కృత్రిమ మేధస్సు పరిచయం,దాని ఆచరణాత్మక అనువర్తనాలు,రోజువారీ పనిని గణనీయంగా సరళీకృతం చేయగల, మెరుగుపరచగల వివిధ సాధనాలు.పాల్గొనేవారు, వినూత్న డిజిటల్ సాధనాలు కృత్రిమ మేధస్సు-ఆధారిత అనువర్తనాలకు చేతుల మీదుగా ఉన్నారు,ఇవి కార్యాలయ సామర్థ్యం, కమ్యూనికేషన్‌ను విప్లవాత్మకంగా మార్చే అవకాశం ఉంది.ఈ వర్క్‌షాప్ ఒక సంచిత వేడుకతో ముగిసింది, ఇక్కడ హెచ్ఆర్ అధిపతి బిజోయ్ కుమార్ సిక్దార్, పిఆర్ విభాగం యొక్క అంతర్గత బ్రాండింగ్, కమ్యూనికేషన్ కార్యక్రమాలకు నిరంతరం సహకరించిన ఉద్యోగులకు మెమెంటోలను అందించిన మనోజ్ ఝా,ఆపరేషన్స్ ఇందులో ఇ-వానీ అంతర్గత నెలవారీ పత్రిక,వివిధ అంతర్గత ప్రచారాలలో పాల్గొనేవారు ఉన్నారు.టెక్నాలజీ-ఆధారిత అభ్యాసం,సామర్థ్యాన్ని పెంపొందించే కార్యక్రమాలను సమగ్రపరచడం ద్వారా ఎన్టిపిసి రామగుండం ఆవిష్కరణ,ఉద్యోగుల అభివృద్ధికి తన నిబద్ధతను కొనసాగిస్తోందని అన్నారు.

## ఇటీవలే ప్రేమ వివాహం

### రియాక్టర్ పేలుడులో దంపతుల దుర్మరణం



**టీ మీడియా, జూలై 1 ,సంగారెడ్డి :** ప్రేమ వివాహం చేసుకున్న నూతన దంపతులు పాశమైలారంలోని సిగాచి ప్రమాదంలో మృతి చెందారు. సోమవారం సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన ప్రమాదం పలు కుటుంబాల్లో విషాదం నింపింది. ప్రమాద సమయంలో కంపెనీలో పనిచేస్తున్న కడప జిల్లా జమ్మలమడుగుకు చెందిన నిఖిల్? రెడ్డి, శ్రీరమ్య ఆచూకీ గల్లంతైంది. నిఖిల్? రెడ్డి ఇటీవలే ముద్దనూరు మండలం పెనికలపాడు గ్రామానికి చెందిన నామాల శ్రీరమ్యను ప్రేమ వివాహం చేసుకున్నారు. ఈ ఆషాఢ మాసం తర్వాత పెద్దల సమక్షంలో ఘనంగా వేడుక చేద్దామని అనుకున్నారు. ఈ క్రమంలో పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో దంపతులిద్దరూ దుర్మణం చెందారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఇరు కుటుంబాలకు చెందిన వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.వైస్? ప్రెసిడెంట్? మృతి : సిగాచి రసాయన పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో ప్లాంట్ వైస్ ప్రెసిడెంట్ ఎల్ఎన్ గోవన్ మృతిచెందారు. గోవన్ ప్లాంట్‌లోకి అడుగుపెట్టిన సమయంలోనే పేలుడు సంభవించడంతో ప్రమాద ధాటికి ఆయన కారు నుజ్జునుజ్జయింది.ప్రమాద స్థలాన్ని పరిశీలించిన సీఎం రేవంత్ : ఈ ఘటనలో మృతుల సంఖ్య 36కు చేరింది. మరి కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని అధికారులు చెబుతున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న వారికోసం సహాయక చర్యలు వేగంగా కొనసాగుతున్నాయి. ఇదిలా ఉండగా ఘటనాస్థలిని సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఘటనపై వివరాలను జిల్లా ఇంఛార్జి మంత్రి వివేక్?, మంత్రి దామోదర రాజ నర్సింహను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రమాద స్థలంలోనే మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం పటాన్‌చెరులోని ధ్రువ ఆస్పత్రికి వెళ్లారు. చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు.

# తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగుల వేతనాల్లో కోత

అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అస్సోంలో ఇప్పటికే అటువంటి పథకం అమలవుతోందని, ఇతర రాష్ట్రాల్లో ఇంకా అటువంటివి ఏవైనా ఉంటే పరిశీలించి ఒక నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సాధికారిత శాఖలపై తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా ట్రాన్స్ జెండర్లకు ప్రస్తుతం ట్రాఫిక్ విభాగంలో అవకాశం కల్పించామని, వారి సేవలను రవాణా, దేవాదాయ శాఖ, వైద్య ఆరోగ్య శాఖలతోపాటు ఐటీ, ఇతర కంపెనీలు వినియోగించుకునేలా చూడాలని అధికారులకు రేవంత్ రెడ్డి సూచించారు. అదేవిధంగా తెలంగాణ అంగన్ వాడీలు దేశానికి రోల్ మోడల్ గా నిలిచేలా తీర్చిదిద్దాలని, ఇందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.తెలంగాణ రైజింగ్ -2047 డాక్యుమెంట్ లో చిన్నారులు, మహిళలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలపై విధివిధానాలు రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.